జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మార్చి 13, 2026 పేజీలు: 6





## కాంగ్రెస్ జెండా నీడలోనే
# కడవరకు ఉందాం..

- పార్టీ లైన్ తప్పే ప్రసక్తే లేదు
- బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది
- బిజేపి పార్టీ వెంటిలేషన్ పై ఉంది
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మార్చి 12 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ లైన్‌కు కట్టుబడి చివరివరకు కాంగ్రెస్ జెండా కిందే పని చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని ఆర్జీ గార్డెన్స్‌లో నిర్వహించిన వనపర్తి మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శివ సేన రెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో

-మిగతా 2లో..

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికకు
# ప్రజాప్రతినిధులే బలం

- సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు జిల్లా స్థాయి శిక్షణ
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులై పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు.

-మిగతా 2లో..







## అనుమతులు లేకుండా
# వెంచర్ ఏర్పాటు

-ప్రభుత్వ ఆదాయానికి గండి? -గంగాపురం గ్రామంలో అక్రమ లేఅవుట్ కలకలం
-అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్

**జడ్చర్ల, మార్చి 12, ప్రజా జ్యోతి** ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసిన ఘటన జడ్చర్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది. జడ్చర్ల మండలంలోని గంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నంబర్లు 160, 161లో సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ఎలాంటి అధికార అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వం నూతన లేఅవుట్లు ఏర్పాటు చేయడంపై కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా అనుమతుల ప్రకారం మాత్రమే వెంచర్లు ఏర్పాటు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే గంగాపురం గ్రామంలో ఈ నిబంధనలను పూర్తిగా విస్మరించి వెంచర్ ఏర్పాటు చేయడం వెనుక ఎవరి ప్రోత్సాహం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో అక్రమ లేఅవుట్లను అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్న పంచాయతీ

-మిగతా 2లో..



# కాంగ్రెస్ జెండా నీడలోనే కడవరకు ఉందాం..

కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి బలమైన భవిష్యత్తు ఉందని, మరో 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉండే అవకాశముందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడిపోయిందని, బీజేపి ప్రస్తుతం రాజకీయంగా కష్టకాలాన్ని ఎదుర్కొంటోందని విమర్శించారు. దేశ భవిష్యత్తు కోసం ప్రతి కార్యకర్త భావి ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తూ, పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు కల్పిస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితర పదవుల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సీసీ రహదారులు, 70 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారం, అమృత్ పథకం ద్వారా తాగునీటి ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, 250 కోట్లతో 500 పడకల ఆసుపత్రి, 81 కోట్లతో కోర్టు భవనం నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఐటీ టవర్, బైపాస్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, పట్టణ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు వివరించారు. మహిళల అభ్యున్నతి కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, మహిళా క్యాంటీన్లు, విద్యార్థులకు యూనిఫాంల తయారీ, సోలార్ ప్లాంట్లు, డీజిల్ బంకులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ వనపర్తి నియోజకవర్గంలో మాత్రమే 32 వేల రేషన్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి నందిమల్ల యాదయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికకు

# ప్రజాప్రతినిధులే బలం

గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అనంత మారుతి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖుష్బూ గుప్తా, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ దరావత్ జానకి తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు పది ప్రాధాన్యత అంశాలతో షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడుతుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల ప్రకారం తమ విధులు, బాధ్యతలు, అధికారాలపై అవగాహన కలిగి సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, పారిశుధ్యం, ప్రజారోగ్యం, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, పాఠశాలల్లో సౌకర్యాల మెరుగుదల, విద్యార్థుల నమోదు పెంపు వంటి కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమం ఐదు దశల్లో 10 ప్రాధాన్యత అంశాలతో 99 రోజుల పాటు నిర్వహించబడుతుందని తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, ఏప్రిల్ 16న మండల, మున్సిపల్ స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో "నో టు డ్రగ్స్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం లేదా సరఫరా జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయగలరని తెలిపారు.

మేయర్ జి. మమత మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజాప్రతినిధులు తమ పరిపాలనా సామర్థ్యాన్ని నిరూపించుకునే మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో ఈ. నవీన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



### అనుమతులు లేకుండా

# వెంచర్ ఏర్పాటు

సర్పంచ్, పాలకవర్గ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి ఈ వ్యవహారంపై ఎందుకు స్పందించడంలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇటువంటి అక్రమ చర్యలు స్థానిక సంస్థల పనితీరుపై కూడా అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసే వారు భవిష్యత్తులో తీవ్ర నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో గ్రామపంచాయతీకి రావాల్సిన పన్నులు, ఇతర ఆదాయాలు కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇలాంటి అక్రమ వెంచర్లను ప్రారంభ దశలోనే గుర్తించి రద్దు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
అక్రమ లేఅవుట్లపై కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం ఎంతవరకు చర్యలు తీసుకుంటుందో అనే విషయంపై ఇప్పుడు స్థానికంగా ఆసక్తి నెలకొంది.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, మార్చి 12 (ప్రజాజ్యోతి):**
వనపర్తి మండలం చిట్యాల గ్రామం పడమటి తండాకు చెందిన నాగమ్మ దేవుల కు చెందిన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారుఅనంతరం అదే గ్రామానికి చెందిన లక్ష్మీ అనిల్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరయ్యారుఈ సందర్భంగా దంపతులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారుఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సొంత ఇల్లు నిర్మించుకోవాలని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని ఆర్థిక స్తోమత సరిపోక రేకులషెడ్లలో గుడిసెల్లో పాడుబడిన ఇంటిలో కాలం వెళ్లదీస్తూ వచ్చామని నేడు ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి మా కలను సహకారం చేశారని వారు ఆనందం వ్యక్తం చేశారు
నిరుపేదల ఇంటి కల సహకారం చేసేందుకు ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు నిరుపేదల అభివృద్ధి కోసం ఆది నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే అండగా నిలిచిందని మధ్యలో వచ్చిన తెలంగాణ పార్టీ అన్ని దోచుకున్నదే తప్ప తమకు ఏం న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తమ జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారుఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ వెంకటేష్, గ్రామ నాయకుడు రఘుపతిరావు, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఎత్తం రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధికి పంచాయతీలు కీలకం






## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : మార్చ్ 12 ప్రజా జ్యోతి**

తాడూర్ మండలంలోని నాగదేవపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామ పంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు ప్రభుత్వం గ్రామ స్ధాయిలో సౌకర్యాలను పెంపొందిస్తోందని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయన్నారు.కార్యక్రమంలో స్ధానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామస్ధులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం కోసం పోరాడింది బీజేపీనే

**- ఎమ్మెల్యే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు**

**- కేంద్రీయ విద్యాలయం నిధులపై బహిరంగ చర్చకు రావాలి**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ డిమాండ్**

సొంత మండలానికి బీటీ రోడ్డు కూడా వేయించలేని ఎమ్మెల్యే నియోజకవర్గానికి రూ.1000 కోట్ల నిధులు తెచ్చామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, కేంద్రీయ విద్యాలయం కోసం పోరాడింది బీజేపీనే అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ స్పష్టం చేశారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా 2025 అక్టోబర్ 3న దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, అందులో భాగంగా వనపర్తి జిల్లా నాగవరం శివారులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నూతన భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు రాజపేట శివారులోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వై టి సి)లో 2026--27 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ పోతుగంటి రాములు కృషి ఫలితంగానే ఈ కేంద్రీయ విద్యాలయం మంజూరైందని పేర్కొన్నారు. అయితే




ఎమ్మెల్యే మేఘా రెడ్డి తానే తీసుకొచ్చానని ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు. కేంద్రీయ విద్యాలయానికి కేంద్రం, రాష్ట్రం ఇచ్చిన నిధుల వివరాలతో బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు భాశెట్టి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు ఆగపోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బికెయం మార్ట్ షాప్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ఐజ (ప్రజా జ్యోతి) మార్చి 12**

మున్సిపాలిటీలో ఉత్తనూర్ చౌరస్తాలో నూతనంగా బికెయం మార్ట్ షాప్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తూముకుంట క్యాషారం పిలుపుమేరకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై బికెయం మార్ట్ షాప్ ను రిబ్బన్ కటింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు గారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి పులికల్ చిన్న హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు గౌడ్, నంద్యాల శీను ,డిష్ భాష ,వీరయ్య చారి తూముకుంట కేకే, భాష, కొండన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు



**కొల్లాపూర్ మార్చి 12 ప్రజా జ్యోతి**

ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు పెడుతున్నట్లుతెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్కూళ్లు నడవనున్నట్లు వెల్లడించారు. అన్ని ప్రైవేటు, గవర్నమెంట్, ఎయిడెడ్ స్కూళ్లు ఈ టైమింగ్స్ పాటించాలని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రైవేటు పాఠశాలలు కూడా కచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

# చిన్నమారూర్ లో నూతన బోర్ మోటార్ ఏర్పాటు



**చిన్నంబావి, మార్చి 12(ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలోని చిన్నమారూర్ గ్రామపంచాయతీ పరిధిలో పాడైన బోరు మోటర్ స్ధానంలో నూతన బోరు మోటర్‌ను గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ ఏర్పాటు చేయించారు.గ్రామంలోని బీసీ కాలనీలో దాసరి శ్రీనివాసులు కల్లం దొడ్డి సమీపంలో ఉన్న బోరు మోటర్ కొన్ని రోజుల క్రితం చెడిపోవడంతో కాలనీ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి నూతన బోరు మోటర్ ఏర్పాటు చేయించారు.దీంతో కాలనీ ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి అధికారులతో సమన్వయం చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని సర్పంచ్ మద్దూరి శంకర్ తెలిపారు. తమ సమస్యపై తక్షణమే స్పందించి బోరు మోటర్ ఏర్పాటు చేయించిన సర్పంచ్‌కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వ్యర్థాలపై మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాలు**

**మహబూబ్‌నగర్, మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం 7వ రోజు భూత్పూర్ మున్సి పాలిటీలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్స్, రెస్టారెంట్లు, హోటళ్లు వంటి భారీగా వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలను గుర్తించి వారికి అధికారులు నోటీసులు జారీ చేశారు. తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా నిర్వహించాల్సిన అవసరంపై నిర్వాహకులకు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక స్వచ్ఛత కార్య క్రమాలు చేపట్టి పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. పరిస రాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు.



## మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సెలక్షన్

**కొల్లాపూర్ మార్చి 12 ప్రజా జ్యోతి**



కొల్లాపూర్ మండలం మరియు పెంట్లవెల్లి మండలం లోని విద్యార్థులు, 4వ తరగతిలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి నిర్వహించే సెలక్షన్ కు ఆన్లైన్లో అప్లై చేసిన వారు, మండల స్ధాయి సెలక్షన్స్ కోసం 17/03/2026 నాడు ఉదయం 8 గంటలకు మినీ స్టేడియం గ్రౌండ్కు రిపోర్ట్ చేయవలెను.విద్యార్థులకు సూచనలు

1. విద్యార్థులు తమ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ స్లిప్ తీసుకుని రావాలి.
2. సెలక్షన్స్ ప్రక్రియలో పాల్గొనడానికి తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలి.
3. మండల విద్యాధికారి ఎంఈఓ.ఆధ్వర్యంలో సెలక్షన్స్ జరుగుతాయి.

సంప్రదింపులు
మండల విద్యాధికారి ఎంఈఓ
కొల్లాపూర్ మండలం
టెలిఫోన్ నంబర్: ళినంబర్రి.944149629. సంపాదించగలరు.

# గట్టులో విద్యార్థులకు క్విజ్ పోటీలు



## –పెంచికల్పాడు పాఠశాలకు మొదటి బహుమతి



**గట్టు మార్చి 12 (ప్రజా జ్యోతి)**

:గట్టు,మాచర్ల కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఉన్న 9 పాఠశాలల విద్యార్థుల కోసం జడ్.పి.హెచ్.ఎస్ గట్టు పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సాధారణ జ్ఞానం,పోటీ భావన పెంపొందించేందుకు ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్.పి.హెచ్.ఎస్ గట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లారెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు నర్సింహులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నల్లారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సాధారణ జ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9 పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటార్ బాక్యమన్.ఎ,మెంటార్లు హనుమంతు,గంగయ్య,రంగస్వామి,శ్రీశైలం,వినయ్, ప్రేమరాజు పాల్గొన్నారు.పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు.పోటీల ఫలితాల్లో మొదటి బహుమతిని ఎంపీయూపీఎస్ పెంచికల్పాడు, రెండవ బహుమతిని ఎంపీపీఎస్ వాయలకుంట తండా,మూడవ బహుమతిని ఎంపీపీఎస్ ఎల్లందొడ్డి పాఠశాలల విద్యార్థులు సాధించారు.విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానవృద్ధి,ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు పాఠశాలల మధ్య స్నేహపూర్వక పోటీ వాతావరణం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

# వ్యవసాయ కూలీలకు కనీస సౌకర్యాలు, ఆదాయ లోటును లోటును అన్ని ప్రభుత్వమే భరించాలి

## సమగ్ర వ్యవసాయ కూలీల చట్టం రావాలి

## ఏఐపీకే ఎంఎస్ డిమాండ్




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 12( ప్రజా జ్యోతి)**

అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలు నారాయణపేట పట్టణంలో భగత్ సింగ్ భవన్లో ప్రారంభమయ్యాయి ముందుగా సుత్తి కొడవలి శ్రామిక ఎర్రజెండాను జిల్లా అధ్యక్షులు సలీమ్ ఎగురవేశారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నారాయణపేట జిల్లా కార్యదర్శి బి రాము ప్రారంభ ఉపన్యాసం చేశారు. ముఖ్య వక్త గాౠఖమీా రాష్ట్ర అధ్యక్షులు ఎం. కృష్ణ, వక్తలుగా, రాష్ట్ర నాయకులు ప్రసాద్, జిల్లా కార్యదర్శి ప్రశాంత్ , సిపిఐ (మీా) మాస్ లైన్ నారాయణపేట పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, ప్రసంగించారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నరసింహులు, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు జయలక్ష్మి, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ,టియు సి ఐ జిల్లా కార్యదర్శి బి రాము,ాణఖ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పాల్గొని సందేశాలు ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు ఎం. కృష్ణ, ౘాఖఖూ రాష్ట్ర కార్యదర్శి బి రాము మాట్లాడుతూ, సామ్రాజ్యవాద స్వదేశీ గుత్త పెట్టుబడిదారీ వర్గాల లాభాల కోసమే, అనుకూల విధానాలు చేపట్టడం వల్ల మార్కెట్ కోసం ఉత్పత్తి చేస్తున్న రైతాంగం సామ్రాజ్యవాద విపణిలో పోటీకి తట్టుకోలేక రైతాంగం దివాళి చేసి కోట్లాది పేద మధ్యతరగతి రైతులు కూలీగా మారిపోతున్నారు దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు తెలంగాణలో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. అందులో అధిక సంఖ్యలో మహిళా కురులే అధికం వీరి పరిస్థితి చాలా దమనయంగా ఉందని వాపోయారు వ్యవసాయ కూలీలకు సొంత భూమి లేదు దినసరి కూలి పని చేస్తూ కడు దుర్భరంగా బ్రతుకు తున్నారన్నారు. గ్రామాల్లో వీరికి 365 రోజులు పని దొరకడం లేదు వర్షాకాలంలో 60 రోజులు మాత్రమే పని దొరుకుతుంది ప్రజలు ఎవరైనా జీవించాలంటే పనిచేయాలి ఉద్యోగ వర్గాలు రోజు పనిచేస్తారు నెల జీతాలు వస్తుంటాయి రోజు పని దొరికే వ్యవసాయ కూలీల ఆదాయం ఎలా వస్తుందని ప్రశ్నించారు పనిచేయకుంటే చేతికి డబ్బులు రావు కదా వీరి ఆకలి తీరటం ఎట్లా విద్య వైద్యం ఇల్లు కట్టుకోవడం ఎట్లా ఇది పాలకులు కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. నెలకు 26 వేల రూపాయలు చొప్పున ఆదాయం వచ్చే విధంగా ఉండాలి వ్యవసాయ కూలీ రంగంలో ఇంత వేతనం పని దొరకదు అందుకే ఈ లోటును ప్రభుత్వాలే భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది 13వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి రుణమాఫీనే చేయాలి 12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూపాయలు నుండి 24 వేల రూపాయలకు పెన్షన్ పెంచి ఇవ్వాలి. ప్రభుత్వంఇది అమలు చేయడం లేదన్నారు. నేడు దేశంలో పచ్చి మాసియాలో ఇరాన్ పై మూకుమాడిగా సామ్రాజ్యవాద దేశాలు దాడి చేసి దేశ అధ్యక్షుడిఅఱ అతని కుటుంబ సభ్యులను, మరియు 140చిన్న పిల్లలను ప్రజలను హతమార్చి మారడం హోమాన్ని సృష్టిస్తున్నారు. గల్ఫ్ దేశాల మీద ఆయిల్ వ్యాపారంపై పట్టు సాధించడం కోసం అమెరికా నిరంకుశంగా ప్రపంచ పోలీసుగా నియంతల వ్యవహరిస్తుందన్నారు ప్రపంచ శాంతి కాముకులమని చెప్పుకుంటున్న వారెందరో నేడు గొంతు విప్పటం లేదన్నారు యుద్ధాన్ని తక్షణమే ఆపాలని భారత ప్రభుత్వం కోరాలన్నారు పెట్టుబడి సంపద కోసం అమెరికా ఎంతటి మారడం అవమానికైనా తెగిస్తుందన్నారు అమెరికా ఇరాక్, వెనుజులపై, లిబియా నేడు ఇరాన్ పై ఆదిపత్య యుద్ధాన్ని కొనసాగిస్తుంది. ఆయిల్ రిఫైనరీ కంపెనీల మీద స్వాధీనం చేసుకుని గు త్త పెత్త నాన్ని వహించాలి అనుకున్నది. సామ్రాజ్యవాద యుద్ధం వెనుకబడిన దేశాలన్నింటిమీద చేస్తున్న యుద్ధాన్ని ఆపాలని, అమెరికా ఇజ్రాయిల్ దాడిని ఖండించారు. నరేంద్ర మోడీ అమెరికాకు లొంగిపోయి వాణిజ్య పప్పందం ఁ=ాణజు ణజూాదేశ వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని రైతు ఉత్పత్తులను తీవ్రమైన సంక్షోభానికి గురి చేశారన్నారు. వికసిత్భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్ అజివిక వి .బి .జి (రామ్) .జి పేరుతో మత విద్వేషాన్ని ఉన్మాదాన్ని జాతీయత పేరుతో మహాత్మా గాంధీ పేరును తొలగించి ఎఅతీస్త్రం పథకాన్ని నీరుగారిచ్చిందన్నారు. పథకాన్ని రద్దు చేసే దాని కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2006లో ఏర్పడ్డ చట్టాన్ని దాన్నే కొనసాగిస్తూ ,ఉపాధికి సరిపోయే నిధులు కూలీలకు కేటాయించాలని కోరారు. రైతు కూలీలు ఐక్యంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహాసభ పది తీర్మానాలను ఆమోదించింది. అనంతరం నారాయణపేట నూతన జిల్లా కమిటీ ఏడుగురు ఆఫీస్ బేరర్స్ కార్యవర్గాన్న 9 మంది కమిటీ సభ్యులను 3ముగ్గురు కోప్షన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సభలో మద్దూర్ దామరగిద్ద నారాయణపేట, ఊట్కూరు, ధన్వాడ, మక్తల్ ,నర్వ, కొత్తపల్లి 11 మండలాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా నాయకులు కాలేశ్వర్,టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి, హాజీ మలంగ్ , కే మల్లేష్ చెన్నప్ప, వెంకట్ రాములు, బాలు ,ఇస్మాయిల్, కనక రాయుడు ,వై రాజు రామాంజనేయులు, కే మల్లేష్ లు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల అందజేత




**మల్దకల్ మార్చి 12(ప్రజా జ్యోతి):**

మల్దకల్ మండలం లోని స్థానిక పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మల్దకల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్ విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్రాముఖ్యతను వివరించి,పరీక్ష వ్రాసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అదేవిదంగా సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రకళ పుట్టు చీర కార్యక్రమంలో....

## పాల్గొన్న గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



**కొల్లాపూర్ మార్చి 12 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం లోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన సుజాత కీ"శే" మద్దిలేటి గారి ఆహ్వానం మేరకు నేడు చంద్రకళ పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో మాచినేని పల్లి గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేట చైర్ పర్సన్,కౌన్సిలర్లను సన్మానించిన చేయూత స్వచ్ఛంద సంస్థ

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12( ప్రజా జ్యోతి)**

చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్మన్ భర్త జి.ఆర్ రెడ్డి,14వ వార్డ్ కౌన్సిలర్ అరుణ మనోహర్ లను గురువారం ఆ సంస్థ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అంబేడ్కర్ చిత్ర పటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షు రాలు పి ఈశ్వరమ్మ చేత స్వ చ్ఛంద సంస్థ ప్రధాన కార్య దర్శి టి మాధవ్ చేయూత స్వచ్ఛంద సంస్థ మెంబర్స్ పి రమేష్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐ విద్యలో మహబూబ్‌నగర్ ముందంజ

## – ఏ ఐ కార్యక్రమంపై డైట్‌లో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

**మహబూబ్‌నగర్, మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లాలో ఎఫ్‌ఎల్‌ఎన్--ఎఎక్స్ఎల్ ఏఐ ఆధారిత బోధన కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 74 పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా డైట్ కళాశాలలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన పాఠశాలలలోని 50 శాతం మంది ఉపాధ్యాయులకు ఈరోజు శిక్షణ ఇవ్వగా, మిగిలిన 50 శాతం మంది ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యధికంగా సుమారు 74 పాఠశాలల్లో ఎఫ్‌ఎల్‌ఎన్--ఎఎక్స్ఎల్ ఏఐ కార్యక్రమం అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం విస్తరించడానికి జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం ముఖ్య కారణమని చెప్పారు.వచ్చే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని సుమారు 250 పాఠశాలలకు విస్తరించి కంప్యూటర్ ఆధారిత బోధన విధానాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎఎక్స్ఎల్ ఏఐ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్‌తో చర్చించి, వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపి సీఎస్ఆర్ నిధుల ద్వారా కంప్యూటర్లను అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఎంపిక చేసిన పాఠశాలలకు మార్చి 16లోపు కంప్యూటర్లు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇప్పటి పరిస్థితుల్లో ప్రతి ఉపాధ్యాయుడు ఏఐ పరిజ్ఞానం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, లేదంటే భవిష్యత్తులో ఏఐలో నిరక్షరాస్యులుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.



ఈ సందర్భంగా ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి విద్యార్థికి ఏఐ ఆధారిత విద్య ఎంతో అవసరమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా పేద విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య అందించడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేస్తే బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సీఎంఓ సుధాకర్ రెడ్డి తెలిపారు.శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం అమలు చేస్తున్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఈ సంవత్సరం కూడా కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా నిర్వహించి విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌పీలుగా కె. నోమేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, రవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యంపై కసరత్తు

## – 423 పంచాయతీల్లో బల్క్ వ్యర్థాలపై సమావేశాలు
## – ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 1715 మందికి అవగాహన

**మహబూబ్‌నగర్, మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఽ గ్రామీణ ఉపాధి శాఖ గురువారం 7వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించింది. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

గ్రామ పంచాయతీ స్థాయిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను విడుదల చేసే దుకాణదారులు, మాంసం, చేపల వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులతో సమావేశాలు నిర్వహించారు. అలాగే గ్రామ పంచాయతీలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆస్తుల నిర్వహణకు సంబంధించిన పనులను గుర్తించి చర్యలు ప్రారంభించారు.

జిల్లాలో మొత్తం 16 మండలాల్లోని 423 గ్రామ పంచాయతీల్లో బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించగా, వాటిలో 1715 మంది పాల్గొన్నారు. మండల స్థాయి ఒకరోజు ఒరియెంటేషన్ శిక్షణలో 391 మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొత్తం 578 ఆస్తి నిర్వహణ పనులు గుర్తించారు.

అడ్డాకల్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి 117 మంది పాల్గొన్నారు. బాలానగర్ మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో 184 మంది పాల్గొన్నారు. భూత్పూర్ మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించి 87 మందికి అవగాహన కల్పించారు.

చిన్నచింతకుంట మండలంలో ఉన్న 50 ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేశారు. గండీడ్ మండలంలోని 56 ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకుల్లో 53 ట్యాంకులను శుభ్రపరిచారు. ముసాపేట్ మండలంలోని 40 ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులు, నవాబ్‌పేట్ మండలంలోని 114 ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులు పూర్తిగా శుభ్రం చేయబడ్డాయి.

జడ్చర్ల మండలంలోని 45 గ్రామ పంచాయతీల్లో సమావేశాలు నిర్వహించగా 261 మంది పాల్గొన్నారు. కోయిల్కొండ మండలంలోని 44 గ్రామ పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో 98 మంది పాల్గొన్నారు. కౌకుంట్ల




మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో 62 మంది పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో జరిగిన సమావేశాల్లో 66 మంది పాల్గొన్నారు.

మిడ్జిల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 54 మంది పాల్గొనగా, మొహమ్మదాబాద్ మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 82 మంది పాల్గొన్నారు. రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన సమావేశాల్లో 122 మంది పాల్గొన్నారు.

ఇక పలు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కోయిల్కొండ మండలంలోని ఆచార్యాపూర్, మహబూబ్‌నగర్ మండలంలోని గాజులపేట, మొహమ్మదాబాద్ మండలంలోని చిన్నాయిపల్లి, రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీల్లో వ్యర్థాల నిర్వహణపై దుకాణదారులకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.




# రేపు కోటకొండలో జరిగే ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

**డాక్టర్ నర్సింగ్ రావు**



**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి మార్చ్ 12 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు డాక్టర్ నర్సింగ్ రావు తెలియజేశారు, ఈ వైద్య శిబిరంలో గైనకాలజీ డెంటల్ ఇఎన్టి ఎముకల చిన్నపిల్లల వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని కాబట్టి చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు విజయవంతం చేసుకోవాల్సిందిగా ప్రజలను కోరుతున్నారు

# వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 12 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు మరియు కోచులకు క్రీడాభివందనములు నాలుగో తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కొరకు ఈరోజు చివరి రోజు కావున ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేయించగలరని మనవి. 13/3/2026 ˥శీ 17/3/2026 వరకు మండల స్థాయిలో సెలక్షన్స్ నిర్వహించబడును. మండల స్థాయిలో సెలక్షన్స్ నిర్వహించడానికి ప్రతి మండలంలో కనీసము 20 మంది బాలురు 20 మంది బాలికలు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలి, వారిలో నుండి పదిమంది బాలురు పదిమంది బాలికలను జిల్లాకు ఎంఈఓ గారి లాగిన్ ద్వారా పంపించాలి, ఒకవేళ మండల స్థాయిలో సంఖ్య తక్కువ ఉన్నచో నేరుగా జిల్లా స్థాయి పోటీలకు పంపించబడును. జిల్లా స్థాయి పోటీలు ఈనెల 31/3/2026 స్థానిక జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ఉదయము 9 గంటల నుండి సెలక్షన్స్ ఉంటాయి.

# కర్ణాటక నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు ఉచిత వైద్య శిబిరం

## –కర్నూల్ మెడికేర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు ఫ్రీ మెడిసిన్




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 12:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలో కర్ణాటక నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు కర్నూల్ మెడికేర్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో గురువారం 350 మంది భక్తులకు బీపీ,షుగర్ చెక్ చేసి వారికి కావాల్సిన మెడిసిన్ ఇవ్వడం జరిగింది అంతేకాకుండా భక్తులకు వాటర్ ప్యాకెట్స్ మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగింది హాస్పటల్ యజమాన్యం మాట్లాడుతూ..కర్ణాటక నుండి శ్రీశైలం వెళ్లే భక్తులకు 350 మందికి వారి యొక్క ఆరోగ్య పరిషత్తులు పరీక్షించి వారికి తగిన వైద్యం చేసి ఫ్రీ మెడిసిన్ ఇవ్వడం జరిగిందని తెలపడం జరిగింది.



# నిద్రపోతున్న సమయంలోనే నీళ్లు వదిలేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**-అమ్మాయిపల్లిలో నీటి సరఫరాపై గ్రామస్తుల ఆగ్రహం**
**-ప్రజల కోసమా... కొత్త ఇళ్ల నిర్మాణాల కోసమా?**

**చిన్నంబావి, మార్చి 12 (ప్రజాజ్యోతి)**
మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో తాగునీటి సరఫరా విషయంలో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీకి చెందిన వాటర్ మెన్ తెల్లవారుజామున 3 గంటల నుంచి 4 గంటల మధ్య నీటిని వదులుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ సమయంలో ప్రజలు నిద్రలో ఉండటంతో నీళ్లు పట్టుకునే అవకాశం లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతున్న పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలుమార్లు కోరినా పరిస్థితిలో మార్పు రాలేదని వారు వాపోతున్నారు. వాటర్ మెన్ తన ఇష్టానుసారంగా ఎప్పుడైనా నీళ్లు వదిలేయడం, ఎప్పుడైనా బంద్ చేయడం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దురుసుగా మాట్లాడుతున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. మండలంలోని ఇతర గ్రామాల్లో ఉదయం, సాయంత్రం నిర్దిష్ట సమయాల్లోనే నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ అమ్మాయిపల్లిలో మాత్రం అలాంటి విధానం పాటించడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. తెల్లవారుజామున నీళ్లు వదలడం ప్రజల అవసరాల కోసమా, లేక గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న కొన్ని ఇళ్ల అవసరాల కోసమా అన్న



అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్‌తో పాటు మండల అధికారులు, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ సెక్రటరీ స్పందించి గ్రామంలో నీటి సరఫరాకు నిర్దిష్ట సమయాలు నిర్ణయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి వీధికి ప్రజలకు అనుకూలమైన సమయాల్లో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎరువుల గోదాం, గ్యాస్ ఏజెన్సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- యూరియా విక్రయాలు ఈ-పాస్ ద్వారానే చేయాలి**
**- అధికారులకు ఆదేశాలు**

**మహబూబ్‌నగర్, మార్చి 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్‌లోని డీసీఎంఎస్ ఎరువుల గోదాంను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న ఎరువుల నిల్వలు, ఈ--పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విక్రయాలపై ఆమె సమీక్షించారు. యూరియా కోసం ముందుగా బుక్ చేసుకున్న రైతులకు ఈ--పాస్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని అధికారులకు సూచించారు. ఈ--పాస్‌లో నమోదైన విక్రయాలు మరియు గోదాంలో ఉన్న నిల్వల మధ్య ఎలాంటి తేడా ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రస్తుతం 7,652 యూరియా బ్యాగులు బుకింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని, జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ వివరించారు. అనంతరం కలెక్టర్ స్వప్న గ్యాస్ ఏజెన్సీని కూడా తనిఖీ చేసి గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంపై వివరాలు తెలుసుకున్నారు. గృహ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సక్రమంగా సరఫరా చేయాలని, వాణిజ్య అవసరాలకు గృహ



వినియోగ సిలిండర్లను మళ్లించవద్దని డీలర్లకు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో సమావేశం నిర్వహించి గృహ వినియోగదారులకు సిలిండర్లను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.

# సాయి కృప హాస్పటల్ వైద్యుడు కొండా శ్రీనివాసులు అరెస్ట్.. రిమాండ్

**కొల్లాపూర్ మార్చి 12 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ చిరరస్తలో ఉన్న సాయి కృప ప్రైవేటు వైద్య ధవఖానలో మైనర్ బాలికకు అబార్షన్ చేసిన సంఘటనలో ప్రైవేటు వైద్యశాల నిర్వాహకుడు కొండ శ్రీనివాసులు మైనర్ బాలికకు అబార్షన్ చేసిన టైం లో విధినిరోహణలో ఉన్న గైనకాలజిస్ట్ భవ్య శ్రీ. నర్సు స్వాతి లను పోలీసులు అరెస్టు చేసిన సంఘటనలో గురువారం రోజు ఉదయం 10 గంటలకు కొల్లాపూర్ పరిధిలో ఉన్న కోర్టులో హాజరు పరచగా వారిని రిమాండ్లో ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించడంతో గురువారము సాయంత్రము పోలీసులు ఆ ముగ్గురిని జైలుకు తరలించారు. ప్రైవేటు వైద్యశాల సాయి కృప హాస్పిటల్ లో మైనర్ బాలికకు అబార్షన్ జరిగిన సంఘటన సమాచారం తెలుసుకున్న నాగర్ కర్నూల్ పోలీస్ డిఎస్పి శ్రీనివాసులుకు అందిన సమాచారం ప్రకారం బుధవారం రాత్రి నుంచి సాయి కృప హాస్పటల్ యజమాని కొండ శ్రీనివాసులు అదుపులోకి తీసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి బుర్రి శ్రీనివాసులు కొల్లాపూర్ మండల సిఐ మహేష్ ఎస్సై బందారి సురేష్ పెద్దకొత్తపల్లి ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంకాలం 8:30 సమయ ప్రాంతంలో పోలీసులు అదుపులోకి సాయి కృప ప్రైవేటు వైద్యశాల కొండ శ్రీనివాసులు వారితోపాటు ఇద్దరిని అరెస్టు చేశారు. గురువారము ఉదయము కొండ శ్రీనివాసు కు వైద్య పరీక్షలు నిర్వహించి. అనంతరం కొల్లాపూర్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ముగ్గురికి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడికి ఆదేశించడంతో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల పోలీసులు జిల్లా కేంద్రంలోని జైలుకు ఆ ముగ్గురిని గురువారం సాయంత్రం తరలించారు. సాయి కృప ప్రైవేట్ దావకానలో ఉన్న పేషెంట్లను బయటికి పంపించి వైద్యశాల నిర్వాహకుడు కొండ శ్రీనివాసులు శక్తిని పోలీసులు బుధవారం రాత్రి 8:30 వరకు అదుపులోకి తీసుకొని వైద్యశాలలోనే స్కానింగ్ రూమ్ పరికరాలను



పరిశీలించి, స్కానింగ్ రూమును అందులో ఉన్న పరికరాలతో సహా సీజ్ చేసినట్లు డి ఎం హెచ్ ఓ రవి కుమార్ నాయక్ బుధవారం రాత్రి మీడియాకు తెలియజేశారు.





# ఖాజీపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ**




**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి12:**
నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట ఆర్టీసీ డీఎం కార్యాలయంలో అసిస్టెంట్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఖాజీపూర్ గ్రామం నుంచి లోకుర్తి, ఆశాన్‌పల్లి మీదుగా మద్దూరుకు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు విద్యాభ్యాసం, ఉద్యోగాలు మరియు ఇతర అవసరాల కోసం వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అయితే సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థుల సమయానికి అనుగుణంగా ఉదయం మరియు సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, జిల్లా నాయకులు కాశి, కొండ అంజి, సంతోష్, లాలు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు శ్రీహరి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం

**దగడపల్లి 2008--09 పదో తరగతి బ్యాచ్ మిత్రుల సహాయం**

**చిన్నంబావి, మార్చి 12(ప్రజాజ్యోతి)**
మండల పరిధిలోని దగడపల్లి గ్రామానికి చెందిన మహేష్ ఇటీవల మృతి చెందడంతో అతని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2008--09 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన పూర్వ విద్యార్థులు, నిరుపేద కుటుంబానికి రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు ఇక లేడనే విషయం ఎంతో బాధాకరమని తెలిపారు. అతని కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో కొంతైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో అందరూ కలిసి తమ వంతు సహాయం అందించినట్లు చెప్పారు. మిత్రత్వానికి నిదర్శనంగా చేసిన ఈ సహాయాన్ని గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో కూడా మిత్రుని కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. హరుణ్ పాషా, జి. శివకుమార్ యాదవ్, చక్రిధర్ రెడ్డి, రాకేష్ కుమార్ యాదవ్, రామకృష్ణ పరమహంస రెడ్డి, ఎం. రాజశేఖర్ చారి, చాకలి రాజు, ఎం. అశోక్ కుమార్ గౌడ్, గుంటి గోపాల్, పార్థసారథి, బి. ఆంజనేయులు, గణేష్, షేకిల్ రిహాజ్, బి. రాజు, జి. శివకుమార్, ఎ. అశోక్, ఓ. శ్రీనివాసులు, సి. రాజేష్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

